దాడి చేసింది జగన్ అభిమాని అంటున్నారు : డీజీపీ

అమరావతి, మేజర్‌న్యూస్: ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిపై విశాఖ ఎయిర్ పోర్టులో జరిగిన దాడి ఘటనను ఏపీ డీజీపీ ఆర్పీ రాకూర్ మీడియాకు వివరించారు. దాడి చేసిన వ్యక్తి జగన్ అభిమాని అని తెలిసిందని, పబ్లిసిటీ కోసమే అతడు దాడిచేసినట్లు అనిపిస్తోందని ఆయన చెప్పారు. "మధ్యాహ్నం 12 గంటలకు జగన్ వీఐపీ లాంజ్‌కు వచ్చారు. అక్కడి సర్వర్ అందరికీ టీ ఇచ్చాడు. 2.30 గంటలకు మళ్లీ కాఫీ ఇచ్చాడు. ఆ తర్వాత జగన్‌తో సెల్ఫీ దిగాలని అడిగాడు. ఎడమ చేతితే సెల్ఫీ తీసుకుంటూనే, కుడి చేతితో జేబులో నుంచి కత్తి తీశాడు. కత్తితో జగన్ ఎడమ భుజంపై దాడి చేశాడు. అక్కడున్న సీఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దినేశ్‌కుమార్‌తో పాటు వై.ఎస్.జగన్ గన్‌మెన్‌లు వెంటనే స్పందించి అడ్డుకున్నారు. దాడి చేసిన వ్యక్తిని పట్టుకుని సీఐఎస్ఎఫ్ అధికారులకు అప్పగించారు. ఈ ఘటనపై విచారణ జరగుతోంది. విచారణలో అన్ని విషయాలు బయటకు వస్తాయి. జగన్‌కు ఫస్ట్ ఎయిడ్ చేశాక విమానంలో హైదరాబాద్ వెళ్లిపోయారు. జగన్‌పై దాడి చేసిన వ్యక్తి ముమ్మిడివరం మండలం రానేలంకకు చెందిన జానేపల్లి శ్రీనివాసరావుగా గుర్తించాం. శ్రీనివాసరావు జేబులో పది పేజీల లేఖ ఉన్నట్లు గుర్తించాం. దాడికి కారణాలేంటో విచారిస్తాం. ఎయిర్ పోర్టులో ఘటన జరిగింది కాబట్టి సీఐఎస్ఎఫ్ అధికారులే పూర్తి బాధ్యత తీసుకోవాలి. భారీ భద్రత ఉండే ఎయిర్‌పోర్టు లోపలకు కత్తి ఎలా వెళ్లిందో సీఐఎస్ఎఫ్ వారిని అడుగుతున్నాం. రాష్ట్రంలో ఉండే ప్రతి ఒక్కరికీ మేం రక్షణ కల్పిస్తున్నాం. జగన్ కోరితే మరింత భద్రత పెంచుతాం." అని డీజీపీ పేర్కొన్నారు.

బీసీలపై సవతి ప్రేమేనా!

- 11 ఫెడరేషన్లకూ అరకొర నిధులే
- నాలుగేళ్లలో రూ. 830.69 కోట్లు ఖర్చు
- ఆదరణ పథకం కింద అందని ఆధునిక పనిముట్లు
- బీసీ సబ్‌ప్లాన్‌కు రూ.10వేల కోట్లున్నా ఫలితమేదీ
- నివురుగప్పిన నిప్పులా మండిపడుతున్న బీసీలు

(అమరావతి నుంచి 'సూర్య' ప్రధాన ప్రతినిధి) : 'నవ్యాంధ్రలో బీసీల సంక్షేమంపై సర్కారు సవతి ప్రేమ చూపిస్తోంది. ఉన్నత వర్గాలకు ధీటుగా బీసీలు ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం అమరావతి బీసీ కార్పొరేషన్ ద్వారా చేయూత అందిస్తున్నామని చెబుతున్న మాటలు నీటి మూటలుగా మారుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ పథకం, పట్టణ ప్రాంతాల్లో అభ్యుదయ యోజన పథకం, బీసీ సభ్యుల ఆర్థిక అభివృద్ధి కోసం రెండు స్వయం ఉపాధి పథకాలను ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ అమలుచేస్తోంది. అలాగే ఆదరణ పథకం కింద పనిముట్లను అందించడం ద్వారా వెనుకబడిన తరగతులకు చెందిన వృత్తి పనివారి యొక్క శారీరక శ్రమను తగ్గించి ఆదాయం మెరుగయ్యేలా చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో మాత్రం ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. బడుగుల సంక్షేమంపై ప్రశ్నించాల్సిన బీసీ మంత్రులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బీసీల పట్ల ప్రభుత్వానికి ఇదేనా చిత్తశుద్ధి అని బడుగులు ప్రశ్నిస్తున్నారు.'

గత నాలుగు సంవత్సరాల్లో 11 బీసీ ఫెడరేషన్లకు రూ.1008.01 కోట్లు కేటాయించగా ఇప్పటివరకు రూ.830.69 కోట్లు ఖర్చు చేసి 53,703 మందికి మాత్రమే లబ్ది చేకూరింది. ఆదరణ పథకాన్ని రూ.750 కోట్లతో 5లక్షల బీసీలకు లబ్ది చేకూర్చేందుకు 2018-19 ఆర్థిక సంవత్సరంలో జనవరి 20న జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో ఆమోదించారు. పశువుల పెంపకం, గొర్రెపిల్లల పెంపకం, చేపల పెంపకం, నేతపని, బంగారు కమ్మీ, కమ్మరి, ఇత్తడి, వడ్రంగి, రాతి శిల్పం, లాండ్రీ, మృణ్మయకళ, చమురు నొక్కడం, బుట్టలు, జుట్టు వంటి సంప్రదాయ వృత్తులను అనుసరించే రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల జాబితాలో వర్గాల క్రింద డ్రస్సింగ్, టైలరింగ్, డ్రాయింగ్ పతనం ఇంకా సంప్రదాయ కార్యకలాపాలు లేకుండా అనేక బీసీ వర్గాలు వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలను చేపడుతున్నాయి. వృద్ధులైన వారు చాలామంది కళాకారులు కూడా తమ సాంప్రదాయిక కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదరణ పథకాన్ని పునఃప్రారంభించి కులవృత్తుల వారికి అత్యాధునికమైన పనిముట్లు సరఫరా చేసి వారి తలసరి ఆదాయాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామీణ పేదవారిని వారి ఉత్పాదకత మెరుగు పరిచి అదనపు ఆదాయాన్ని సృష్టించడం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. 2017-18 సంవత్సరానికి సంబంధించి బీసీలకు శిక్షణ, నైపుణ్యం అభివృద్ధి కోసం రూ.106 కోట్లు కేటాయించారు. అలాగే ఆదరణ-2 పథకానికి సంబంధించి రూ.100కోట్లు కేటాయించారు. 2016-17 సంవత్సరానికిగాను ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ కోసం రూ.409 కోట్ల సబ్సిడీ అందించింది.ఇందులో 77,001 మంది బీసీ లబ్దిదారులకు రూ.401.56 కోట్లు బ్యాంకు ద్వారా పంపిణీ చేశారు. మిగిలిన రాయితీ మొత్తాన్ని విడుదల చేయనున్నారు. 2017-18 సంవత్సరానికి ప్రభుత్వం రూ.366 కోట్లు కేటాయించగా గ్రాంట్-ఇన్-ఎయిడ్‌గా రూ.300 కోట్లను కేటాయించారు. 2017-18 సంవత్సరానికి ప్రభుత్వం రూ.460 కోట్ల సబ్సిడీ అందించగా ఇందులో 46వేల మంది బీసీ లబ్దిదారుల కోసం కొంత మొత్తం రాయితీ మంజూరు చేశారు. ఇందులో రూ.391.27 కోట్ల సబ్సిడీ మొత్తాన్ని 57,836 మంది బీసీలకు బ్యాంకుల ద్వారా పంపిణీ చేశారు.

సబ్‌ప్లాన్‌తో సంక్షేమ కార్యక్రమాలు ఏవీ : రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారిని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేలా వారి కోసం సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని మొత్తం ప్రణాళిక వ్యయం నుంచి నిధుల్లో కొంత భాగాన్ని కేటాయించారు. 2015-16లో 21 శాఖల ద్వారా రూ.6640.50 కోట్లు కేటాయించగా 2016-17లో33 శాఖల ద్వారా రూ.8832.15 కోట్లు, 2017-18 ఆర్థిక సంవత్సరానికి 37శాఖల ద్వారా రూ.10వేల కోట్లు కేటాయించారు.

బీసీ ఫెడరేషన్లతో మెరుగవని ఆర్థిక స్థితి : రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు చెందిన చేతివృత్తులు, కుల వృత్తుల వారి కోసం, సంక్షేమానికి 11 ఫెడరేషన్లు స్థాపించి వాటి ద్వారా ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుకునే నిమిత్తం ఒక్కొక్క సభ్యునికి రూ.1లక్ష సబ్సిడీతో కూడిన రుణాన్ని వివిధ బ్యాంకుల ద్వారా ప్రభుత్వం మంజూరు చేస్తోంది. రాష్ట్రంలో 11 ఫెడరేషన్లకు సంబంధించి 4లక్షలకు పైగా సభ్యులు వివిధ ఫెడరేషన్లలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రజక సమాఖ్య, నాయిబ్రాహ్మణ, వడ్డె, సగర(ఉప్పర), వాల్మీకి/బోయ, కృష్ణ బలిజ (పూసల), బట్రాజు, మేదర సహకార ఆర్థిక సంస్థ, విశ్వబ్రాహ్మణ సహకార ఆర్థిక సంస్థ, కుమ్మలి/శాలివాహన సమాఖ్య, కల్లుగీత సహకార ఆర్థిక సంస్థ 11 ఫెడరేషన్ల ద్వారా 2016-17 ఆర్థిక సంవత్సరంలో 45,060 మంది లబ్దిదారులకు రూ.354.09కోట్లు సబ్సిడీగా మంజూరు చేయాలని లక్ష్యం పెట్టుకోగా 14781 మంది లబ్దిదారులకు రూ.62.47 కోట్లు సబ్సిడీగా మంజూరైంది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో 30,106 మంది లబ్దిదారులకు రూ.296.06 కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 9488మంది లబ్దిదారులకు రూ.61.67 కోట్లు సబ్సిడీగా మంజూరు చేశారు.

చంద్రన్న పెళ్లికానుకతో చేయూత : బీసీ వధువులకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు 'చంద్రన్న పెళ్లి కానుక' పేరుతో ప్రభుత్వం 2017 అక్టోబర్ 30న జీఓఎంఎస్ నెంబర్ 32 ద్వారా ఉత్తర్వులు జారీ చేసి కొత్త పథకాన్ని ప్రారంభించింది. బాల్య వివాహాలు తగ్గింపు, గృహ హింస నుంచి మహిళలకు రక్షణ కల్పించడం, పేద బీసీ సంఘాలకు వారి వివాహాల నమోదు చేయడానికి, ప్రోత్సహించడానికి, సమాజం యొక్క సంతృప్తి, సంతోషం సూచిక పెంచడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. ప్రతి బీసీ వధువునకు రూ.35వేల ఆర్థికసాయం అందించేలా 40 వేలమందికి ఇచ్చేందుకు బడ్జెట్‌లో రూ.100కోట్లు కేటాయించారు.

గత ప్రభుత్వాలకు భిన్నంగా నిధులు : 2004-05 నుంచి 2014-15 వరకు గత 10 సంవత్సరాల్లో వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం రూ.8482 కోట్లు కేటాయించారు. ఇందులో రూ.8594.49 కోట్లు ఖర్చు చేసి 135.76 కోట్లమందికి లబ్ది చేకూర్చారు. 2014-15 నుండి 2017-18 వరకు గత 4 సంవత్సరాల్లో బీసీల సంక్షేమానికి రూ.10844.47 కోట్లు కేటాయించగా ఇప్పటివరకు రూ.10980.08 కోట్లు ఖర్చు చేసి 70.64 మందికి లబ్ది కలిగింది. 2004-05 నుంచి 2013-14 వరకు గత పదేళ్లలో వెనుకబడిన తరగుతల సహకార ఆర్థిక సంస్థకు రూ.127.49 కోట్లు కేటాయించగా ఇందులో రూ.127.49 కోట్లు ఖర్చు చేసి 1,43,398 మందికి లబ్ది చేకూర్చారు. అలాగే 2014-15 నుంచి 2017-18 వరకు నాలుగేళ్లలో బీసీ సహకార ఆర్థిక సంస్థకు రూ.1019.08 కోట్లు కేటాయించగా ఇప్పటి వరకు రూ.1050.55 కోట్లు ఖర్చు చేసి 2,08,093మందికి లబ్ది చేకూర్చారు. 2004-05 నుంచి 2013-14 వరకు గత పదేళ్లలో 11 బీసీ ఫెడరేషన్లకు రూ.160.15 కోట్లు కేటాయించగా ఇందులో రూ.19.62 కోట్లు ఖర్చు చేసి 18,396మందికి లబ్ది చేకూర్చారు. అలాగే 2014-15 నుంచి 2017-18 వరకు గత నాలుగేళ్లలో 11 బీసీ ఫెడరేషన్లకు రూ.1008.01 కోట్లు కేటాయించగా ఇప్పటివరకు రూ.830.69 కోట్లు ఖర్చు చేసి 53,703 కోట్లమందికి లబ్ది చేకూర్చారు. బీసీల సంక్షేమంపై ప్రభుత్వం ఇప్పటికైనా దృష్టిసారించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ దాడిని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలి: కె.లక్ష్మణ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిపై దాడి జరగడాన్ని బిజెపి రాష్ట్రశాఖ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు గురువారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కే.లక్ష్మణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా జీవితంలో ఉన్నవారు, ప్రజలకు దగ్గరగా ఉన్న సమయంలో దాడి చేయడం అనాగరికం. పలకరిస్తూ, ఫోటో దిగాలనే ఆలోచనతో ఉన్న వ్యక్తి కత్తితో దాడి చేయడాన్ని తీవ్రమైన నేరంగా పరిగణించాలి. ప్రజాస్వామ్య వాదులందరూ రాజకీయ కోణంతో కాకుండా ఈ దాడిని ఖండించాలి. దీనిపై సమగ్ర విచారణ జరిపించి దీని వెనుక ఉన్న కుట్ర కోణాలను వెలికి తీయాలి.

సీట్ల సర్దుబాటు సమస్యే కాదు: కోదండరాం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: మహాకూటమిలో తమ పార్టీకి సీట్ల కేటాయింపుపై టీజేఎస్ కార్యవర్గ సమావేశంలో చర్చ జరగలేదని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీట్ల సర్దుబాటుపై చర్చను ఎక్కడోచోట ఆపాల్సిందేనని, సీట్ల సర్దుబాటు సమస్యే కాదని తెలిపారు. కూటమి తరపున నియమావళిని రూపొందించాలని చెప్పారు.

జగన్ పై దాడిని ఖండించిన అసదుద్దీన్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై విశాఖపట్నం ఎయిర్ పోర్టులో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ చెప్పారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇది పిరికిపందల చర్యగా అభివర్ణించారు. జగన్‌పై దాడి పూర్తిగా భద్రతా వైఫల్యమేనని పేర్కొన్నారు. ఒక వ్యక్తి ఎయిర్ పోర్ట్ లోకి, లాంజ్ లోకి కత్తిని ఎలా తీసుకురాగలిగాడని ఆయన ప్రశ్నించారు. కేంద్ర విమానయాన మంత్రి సురేష్ ప్రభు ఈ ఘటనకు సంబంధించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సెల్ఫీలు వచ్చినప్పటి నుంచి రాజకీయ నాయకులకు రక్షణ కరువైందని అన్నారు. కాగా.. వైజాగ్ ఎయిర్ పోర్టులో శ్రీనివాస్ అనే వ్యక్తి జగన్ పై దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో జగన్ ఎడమ చేతికి గాయమైంది. దాడికి పాల్పడ్డ వ్యక్తిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకుని, విచారణ కొనసాగిస్తున్నారు.

జగన్‌పై దాడి : రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు

(ఏపీ-పొలిటికల్ బ్యూరో) : ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటాయి. వైఎస్ జగన్‌పై దాడి జరిగిందని తెలిసిన వెంటనే అభిమానులు, వైసీపీ కార్యకర్తలు ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ ఆందోళనలు చేపట్టారు. భారీ సంఖ్యలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్న అభిమానులు, కార్యకర్తలు ధర్నాలతో, రాస్తా రోకోలతో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టారు.

కర్నూలు : జగన్‌పై జరిగిన దాడికి నిరసనగా కర్నూలు జిల్లా కలెక్టరేట్ ముందు వైసీపీ నేతలు, కార్యకర్తలు రాస్తారోకో, ఆందోళనలు చేపట్టారు. ఈ ఆందోళనలో పాణ్యం వైసీపీ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, పత్తికొండ ఇంచార్జ్ కంగాటి శ్రీదేవి, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, ఇతర పార్టీ శ్రేణులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతపురం: జగన్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో కార్యకర్తలు నిరసన ర్యాలీ చేపట్టారు. నల్లమాడ, ఓడిసి, ఆమదగూరు, కొత్తచెరువు, పుట్టపర్తి మండల కేంద్రాలలో వైసీపీ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

చిత్తూరు : విశాఖ ఎయిర్ పోర్ట్‌లో జగన్‌పై దాడికి నిరసనగా పీలేరు క్రాస్ రోడ్డులో వైసీపీ కార్యకర్తలు ఆందోళనల బాటపట్టారు. కే.వీ.బీపురంలో వైసీపీ సమన్వయకర్త కోనేటి అదిమూలం ఆధ్వర్యంలోధర్నా, రాస్తారోకోలు చేపట్టారు.

కడప : వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాప్రయత్నాన్ని తట్టుకోలేక వేంపల్లికి చెందిన వైసీపీ కార్యకర్త లక్ష్మీనారాయణ గొంతు కోసుకోవడానికి ప్రయత్నించాడు. అతన్ని పార్టీ శ్రేణులు ,పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం

లక్ష్మీనారాయణను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జగన్‌పై దాడికి నిరసనగా ఓబులవారిపల్లె క్రాస్ రోడ్డు వద్ద మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు.

తూర్పుగోదావరి : విశాఖపట్నం ఎయిర్‌పోర్టు వైఎస్ జగన్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో దేవి చౌక్ వద్ద వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలో వరసాల ప్రసాద్, కర్రి సూరారెడ్డి, అక్షింతల రాజా, నర్సయ్య, వెంకన్న బాబులు పాల్గొన్నారు.

ప్రకాశం: వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డిపై దాడిని సంతనూతలపాడు సమన్వయకర్త టీజేఆర్ సుధాకర్ బాబు ఖండించారు. తక్షణమే సినిమా హీరో శివాజీని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడికి నిరసనగా యర్రగొండపాలెంలో రోడ్డుపై బైఠాయించిన కార్యకర్తలు తమ నిరసన వ్యక్తం చేసారు.

పశ్చిమగోదావరి : వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నాన్ని భీమవరం వైఎస్సార్ సీపీ నేతలు కొయ్యే మోసేన్ రాజు, గాదిరాజు సుబ్బరాజులు ఖండించారు. హత్యాయత్నాన్ని ఖండిస్తూ కొయ్యలగూడెంలో కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

విజయవాడ: జగన్‌పై హత్యాయత్నాన్ని నిరసిస్తూ ముస్లీం మైనార్టీలు ఆందోళన చేపట్టారు. విజయవాడ వన్‌టౌన్ పంజాసెంటర్‌లో ముస్లీంలు ధర్నా చేశారు. హత్యాయత్నం వెనుక కుట్రకు కారకులైన వారిని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

విశాఖపట్నం : వైఎస్ జగన్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ వైస్సార్ సీపీ శ్రేణులు జాతీయ రహదారిపై బైటాయించారు. దీంతో ఎయిర్ పోర్ట్‌కు వెళ్లాల్సిన భారత్, వెస్ట్ ఇండీస్ జట్లు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి

శ్రీకాకుళం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డిపై విశాఖ విమానాశ్రయంలో జరిగిన దాడికి నిరసనగా ఎచ్చెర్ల నియోజకవర్గ సమన్వయ కర్త గొర్లె కిరణ్ కుమార్ ఆద్వర్యంలో రణస్థలం జాతీయ రహదారిపై కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.

నెల్లూరు : వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా కోవూరులో మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. పోలీసుల వైఫల్యం వల్లే ఈ ఘటన జరిగిందని నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు.

జగన్ భుజానికి తొమ్మిది కుట్లు

విశాఖ, మేజర్‌న్యూస్: విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో దాడికి గురైన వైసీపీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌కు హైదరాబాదులోని సిటీ న్యూరో సెంటర్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఆయన ఎడమ భుజానికి వైద్యులు తొమ్మిది కుట్లు వేశారు. 24 గంటల పాటు విశ్రాంతి తీసుకోవాలని జగన్‌కు వైద్యులు సూచించారు. జగన్ వెంట ఆయన సతీమణి భారతి, బంధువులు ఉన్నారు.

NARAYANA DEGREE COLLEGE
COLLEGE CODE: 1260, AFFI/H-UG/2012-13. ACAD/IV-3
Recognized by Govt. of Telangana
Affiliated to Osmania University
H.No.8-137/1, Flot No.98, 99 Sy.No.138,
Koheda (V), Hayathnagar (M),
Ranga Reddy Dist. TS-501510
mail your resume
on or before 1st Nov 2018
e-mail: narayanadegreecollege@gmail.com
Contact : 8179880020
WANTED
Lecturer for Mentioned Subject

SUBJECT	VACANCY
GEOGRAPHY	01

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఇ-టెండర్ ప్రకటన
1. టెండర్ సెరియల్ నెం. TSPMM21-45/2018 నిమిత్తం 220kV, 425kM టర్నింగ్‌లైన్ టాపర్స్ సెట్లు సరఫరా చేయుట కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ క్రింద టెండర్స్‌ను ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆహ్వానిస్తోంది.
2. సెరియల్ నెం. TSPMM41-37/2018, ఎక్స్‌టెండెడ్ వివరణ: ఇంటర్‌సెప్ట్ పీలర్స్ కొరకు అనువర్తించిన 19 నం.లు టేలా కెపెక్స్ నిధులకు (OCDs)తోడుగా 25 నం.లు సెంట్రల్ ఎక్స్ సీలర్లు (SEMs) సరఫరా.
మిగతావారులు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పార్టిక్యులర్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in (తెలంగాణ రాష్ట్రం) నుండి తదుపరి వివరాలను పొందవచ్చును మరియు మిగతా సమాచారాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. సంప్రదించండి: చీఫ్ ఇంజినీర్/P&MM, టిఎస్‌ట్రాన్స్‌కో, ఫోన్: 040-23396000 Extn: 3332/3460/3487/ 3522/3636/3583/3736, www.tstransco.in.
RO No.: 46/18
సం/- చీఫ్ ఇంజినీర్/P&MM

ఏపీ డీజీపీకి గవర్నర్ నరసింహన్ ఫోన్

విశాఖ, మేజర్‌న్యూస్: ఏపీ ప్రతిపక్ష నేత వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిపై హత్యా యత్నం నేపథ్యంలో ఏపీ డీజీపీకి గవర్నర్ నరసింహన్ ఫోన్ చేశారు. హత్యాయత్నంపై వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఘటనపై తక్షణమే నివేదిక ఇవ్వాలని డీజీపీని గవర్నర్ ఆదేశించారు. ఈ క్రమంలో ఏపీ డీజీపీ ఆఫీస్‌కు డీజీపీని వైసీపీ నేతలు కలిశారు. జగన్‌పై హత్యాయత్నం స్థాయి దాడి జరగడంతో వైసీపీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాయి. ఈ ఘటనపై వెంటనే విచారణ చేపట్టాలని విశాఖ ఎయిర్ పోర్ట్ ముందు వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఎయిర్ పోర్ట్‌లోకి కత్తి ఎలా వెళ్లిందని, తనిఖీ చేయ కుండా ఎయిర్ పోర్ట్ సిబ్బంది దుండగుడిని ఎలా లోపలికి పంపించారని వారు అనుమా నాలను వ్యక్తం చేస్తున్నారు. దాడి చేసిన దుండగుడు అక్కడి రెస్టారెంట్‌లో పనిచేస్తుం డగా ఆ రెస్టారెంట్ యజమాని హర్షవర్ధన్ అని, అతను గతంలో గాజువాక నుంచి టీడీపీ టికెట్ కోసం ప్రయత్నించారని ఈ సందర్భంగా వైసీపీ నేతలు ఆరోపించారు.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, వనపర్తి
లేఖ సంఖ్య: జి/1278/2018 తేది: 25.09.2017
(భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనాలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొంద పాక్షు చట్టము 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25 (1) మరకింద)
ఫారం VII
రూటి ప్రకటన (డక్లరేషన్ ఆఫ్ డిక్లరేషన్)
ఈదిగువ నిర్దిష్ట పరిధిన వనపర్తి జిల్లా పాడుగల్ మండలము రింతకుంట గ్రామంలోని పట్టా భూమి విస్తీర్ణములో (0-39) ఏకరములు భూమి ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా D23 14RMI కేనాల్ తుంకర సముద్రం బ్యాలన్సింగ్ రిజర్వాయర్ పనుల నిమిత్తం, అవసరమైయున్నదని భావించి.
కావున వనపర్తి జిల్లా పాడుగల్ మండలము రింతకుంట గ్రామము విస్తీర్ణము (0-39) గుంటలు గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన దానిని పైన చూపిన ప్రాజెక్టు నిర్మాణంనకు అవసరమైనదున భూమిని సేకరించటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.
షెడ్యూల్

క్ర.సం	సర్వే నెం.	పట్టా పాసుపుస్తకం నెం.	పట్టా పాసుపుస్తకం రకం	భూసేకరణ తుంపబడిన విస్తీర్ణం	పట్టాదారు పేరు / అనుభవదారు పేరు	మొత్తం రకం / సంఖ్య / విస్తీర్ణం ఎ. గుంటలలో
1	265	పట్టా	మెట్ట	0-18	శ్యామసుందర్ రావు తండ్రి గోపాల్ రావు	లేవు
2	266	పట్టా	మెట్ట	0-21	శ్యామసుందర్ రావు తండ్రి గోపాల్ రావు	లేవు
			మొత్తం	0-39		

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013 క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప జడ్జి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.
భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇసుక, షేల్ మరియు ఇతర ఖనిజములు జడ్జి భూమిలో లేదా కొంత భాగములో లభ్యమైనవో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు కు నిర్మాణములకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిలో స్వీకరించబడవు.
పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క షెడ్యూల్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ వీమా ప్రాజెక్టు, ఆర్.ఎల్.ఐ.ఎస్.పి-2 పెద్దేరు గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.
సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, (భూసేకరణ) ఆర్.ఎల్.ఐ.ఎస్.పి. యూనిట్-2, పెద్దేరు
సం/- సంయుక్త కలెక్టర్ వనపర్తి
సం/- జిల్లా కలెక్టర్ వనపర్తి
DIPR RO No. 686/LA/PP/2018-19

మాటల్లో పెడుతూనే దాడికి యత్నం?

విశాఖ, మేజర్‌న్యూస్: వైసీపీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. విశాఖపట్నం ఎయిర్‌పోర్టు లాంజ్‌లో ఆయనపై దుండగుడు దాడి చేశాడు. అయితే ఈ దాడి చేసే ముందు జగన్మోహన్ రెడ్డి ఆ దండగుడు మాటల్లో పెట్టే ప్రయత్నం చేశాడు. మాటల్లో పెడుతూ దాడికి పాల్పడినట్లు తెలిసింది. లాంజ్‌లోని వారందరికీ టీ సప్లయ్ చేసేందుకు వచ్చిన దుండగుడు సెల్ఫీ తీసుకుంటానంటూ వై.ఎస్.జగన్ వద్దకు వచ్చి కోడి పందేలకు ఉపయోగించే కత్తితో దాడికి పాల్పడ్డాడు. దీంతో వైఎస్ జగన్ భుజానికి గాయమైంది. దాడి చేసిన వ్యక్తిని ఎయిర్‌పోర్ట్‌లోని ఓ రెస్టారెంట్‌లో పనిచేస్తున్న వెయిటర్ శ్రీనివాస్‌గా గుర్తించారు. ఇదిలావుంటే లాంజ్‌లో వెయిట్ చేస్తున్న జగన్‌కు టీ ఇచ్చిన శ్రీనివాస్ సార్ 160 సీట్లు వస్తాయా అంటూ పలకరించాడు. అనంతరం సెల్ఫీ దిగుతానంటూ దాడిక